# <u>పత్రికా ప్రకటన</u>

## <u>నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నవంబరు 2019</u>

తేదీ 03-11-2019 న జరుగనున్న నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్.టి.యస్.ఇ) 1st లెవెల్ పరీక్ష కొరకు  తెలంగాణా రాష్ట్రములో 10 వ తరగతి చదువుచున్న విద్యార్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైటు '<u>http//bse.telangana.gov.in</u>' ద్వారా ఆహ్వానించబడుచున్నవి.  రాష్ట్రం లోని అన్ని గుర్తింపు పొందిన విద్యా సంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సి.బి.యస్.ఇ మరియు ఐ.సి.యస్.ఇ ల నుండి గుర్తింపు పొందిన విద్యాలయాలలో చదువుచున్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష వ్రాయుటకు అర్హులు.  పరీక్ష రుసుము ప్రతి విద్యార్థికి రూ.100/- చొప్పున <u>చలానా</u> రూపం లో మాత్రమే చెల్లించవలెను. **డిమాండ్ డ్రాఫ్ట్ లు  అంగీకరించ బడవు.** దరఖాస్తులు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసికొను సమయములో పరీక్ష రుసుము వివరములు పొందుపరచవలసి యున్నందున దరఖాస్తులు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసికొనుటకు ముందుగా  పరీక్ష రుసుమును ఏదేని ట్రెజరి బ్రాంచ్ ద్వారా చలాన చెల్లించవలెను. మరియు దరఖాస్తులు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసికొను సమయములో తెలంగాణ ప్రభుత్వము చే మాత్రమే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రమును యస్.సి/యస్.టి/ఒబిసి నాన్ క్రీమీలేయర్ విద్యార్థులు, ఇన్ కం మరియు ఎస్సెట్స్ ధృవీకరణ పత్రమును ఇడబ్ల్యుయస్(ఎకనమికల్లీ వీకర్ సెక్షన్స్) విద్యార్థులు,  వైద్య ధృవీకరణ పత్రమును అంగవైకల్య విద్యార్థులు  పొందుపరచవలసి యున్నది. ఒబిసి విద్యార్థులు నాన్ క్రీమీలేయర్ ధృవీకరణ పత్రముతో కూడి ఉన్న కుల ధృవీకరణ పత్రమును పొందుపరచవలసి యున్నది. ఓబిసి క్రీమీలేయర్ విద్యార్థులు సాదారణ  విద్యార్థులుగా పరిగణించ బడును. పరీక్ష విధానము, మరియు ఇతర వివరములు  కార్యాలయపు వెబ్ సైటు '<u>http//bse.telangana.gov.in</u>'  నందు ఆంగ్ల పత్రికా ప్రకటన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నవంబరు 2019 లో పొందగలరు.  ఏదేని అదనపు వివరముల కొరకు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గాని, ప్రభుత్వ పరీక్షల సంచాలకుల  కార్యాలయము హైదరాబాదు లో  గాని సంప్రదించగలరు.

| | |
|---|---|
| ట్రెజరి బ్రాంచ్ లో పరీక్ష రుసుము చలాన ద్వారా చెల్లించుటకు చివరి తేదీ | 28-08-2019 |
| దరఖాస్తులు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసికొనుటకు చివరి తేదీ | 29-08-2019 |
| ప్రధానోపాధ్యాయులు ముద్రిత దరఖాస్తులను, రెండు సెట్స్ ముద్రిత నామినల్ రోల్స్ లను మరియు చలానాలను  జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లో సమర్పించుటకు చివరి తేదీ (ముద్రిత దరఖాస్తులను ముద్రిత, నామినల్ రోల్స్ లను, కుల,వైద్య  ధ్రువీకరణ పత్రముల నకలులను సంబంధిత  ప్రధానోపాధ్యాయులు తప్పక  ధ్రువీకరించవలెను) (యస్సీ,యస్టీ, ఐబిసి నాన్ క్రీమీలేయర్. పిహెచ్ సి వారు  కుల, నాన్ క్రీమీలేయర్, వైద్య ధ్రువీకరణ  పత్ర నకలును, ఇడబ్ల్యుయస్ వారు ఇన్ కం మరియు ఎస్సెట్స్ ధృవీకరణ పత్ర నకలును దరఖాస్తుకు  జతచేయ వలెను) లేనిఎడల అట్టి వారు సాదారణ  విద్యార్థులుగా పరిగణించ బడును. | 30-08-2019 |
| జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయపు సిబ్బంది, నామినల్ రోల్స్ లను  మరియు చలానాలను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయంలో సమర్పించుటకు చివరి తేదీ | 31-08-2019 |

సం/- బి.సుధాకర్

సంచాలకులు

//ధృవీకరించబడినది//

ఉపకమీషనర్